APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ **వార్త**

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 66 | జులై 28 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## మాలిలో భారతీయుడి కిడ్నాప్.. రూ. 44 కోట్లు చెల్లించి బయటపడ్డాడు..

మాలిలో ఓ భారతీయ వ్యాపారి కిడ్నాప్‌కు గురయ్యారు. వ్యాపారిని విడిచిపెట్టాలంటే.. 44 కోట్ల రూపాయలు చెల్లించాలని కిడ్నాపర్లు డిమాండ్ చేశారు. కుటుంబసభ్యులు 44 కోట్ల రూపాయలు చెల్లించి వ్యాపారిని కిడ్నాపర్ల చెరనుంచి విడిపించుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాకు చెందిన 75 ఏళ్ల ధీరూ రమణి అనే వ్యక్తి అమెరికాలో సెటిల్ అయ్యారు. ఆయన ఫ్యామిలీ మొత్తం వజ్రాల వ్యాపారంలోనే ఉంది. కొంతకాలం క్రితం ధీరూ రమణి మాలి దేశంలో బంగారు గనిని కొన్నారు. అప్పటినుంచి మాలిలోనే ఉంటున్నారు. గత ఏప్రిల్ నెలలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయనను కిడ్నాప్ చేశారు. కిడ్నాపర్లు అమెరికాలో ఉంటున్న ధీరూ రమణి కుటుంబసభ్యులకు ఫోన్ చేశారు. ధీరూను విడిచిపెట్టాలంటే 100 కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే, రెండు వర్గాల మధ్య చర్చలు జరిగాయి.

## ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్: భారత షూటర్ల హవా.. ఈషా సింగ్‌కు స్వర్ణం

చైనాలోని హాంగ్‌ఝౌలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ పోటీల్లో భారత షూటర్లు సత్తా చాటారు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో ఈషా సింగ్ పసిడి పతకం సాధించింది. మరోవైపు ఒలింపిక్ పతక విజేత మను బాకర్ కాంస్య పతకం నెగ్గింది. దీంతో ఈ విభాగంలో భారత్‌కు డబుల్ పోడియం లభించింది. 21 ఏళ్ల హైదరాబాద్ షూటర్ ఈషా ఫైనల్లో అసాధారణ ప్రదర్శన కనబర్చింది. 40 హిట్స్‌తో అగ్రస్థానంలో నిలిచింది. క్వాలిఫికేషన్‌లో మను బాకర్ 586-20ఇ స్కోరుతో అగ్రస్థానంలో నిలవగా, ఈషా సింగ్ 585-18తో రెండో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది. అయితే ఫైనల్‌లో మాత్రం మను బాకర్‌ను వెనక్కి నెట్టి ఈషా సింగ్ స్వర్ణం సాధించింది.

# కూటమి నుంచి ఇద్దరికి ఎమ్మెల్సీ పదవులు



ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి పార్టీలు వైసీపీ లక్ష్యంగా కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. ముందుగా స్థానిక ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించాలని భావిస్తున్నాయి. ఇందు కోసం మూడు పార్టీలు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయి. కాగా, శాసన మండలిలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్సీలు పదవీ విరమణ చేయనున్నారు. ఈ స్థానాల్లో కూటమి నుంచి కొత్తగా ఇద్దరికి అవకాశం దక్కనుంది. వీరి విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కొత్త ఎమ్మెల్సీల ఎంపిక పైన కూటమి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. టీడీపీకి ఈ రెండు స్థానాలు దక్కటం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం అసెంబ్లీలో కూటమికి 164 మంది సభ్యుల బలం ఉంది. మండలిలో మాత్రం వైసీపీకి ఆధిక్యత కొనసాగుతోంది. ఈ క్రమంలోనే వైసీపికి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీలు పదవీ విరమణ చేస్తున్నారు. చేయనున్నారు. వారి స్థానంలో కూటమి నుంచి ఇద్దరి పేర్లు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. గవర్నర్ కోటాలో వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్నమండలి డిప్యూటీ ఛైర్మన్ జాకియా ఖానం, ఎమ్మెల్సీ రవీంద్రబాబు పదవీకాలం పూర్తికానుంది. ఇప్పటికే జాకియా ఖానం బీజేపీకి దగ్గరయ్యారు. ఈ ఇద్దరి పదవీ కాలం ముగియటంతో ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలంతో రెండు సీట్లు కూటమి ఖాతాలోనే జమ కానున్నాయి. అందులో భాగంగా ఈ రెండు స్థానాల భర్తీ విషయంలో ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. సామాజిక - ప్రాంతీయ సమీకరణాల ఆధారంగా ఎంపిక చేస్తున్నారు. తుది కసరత్తు... ఛాన్స్ దక్కేదెవరికి 2024 ఎన్నిక సమయంలో పలువురు సీనియర్లకు సీట్ల త్యాగం చేసిన కారణంగా ఎమ్మెల్సీ సీట్ల పైన హామీ ఇచ్చారు. వారిలో చాలా మంది ఇప్పుడు ఈ సీట్ల వైపు ఆశగా చూస్తున్నారు. దేవినేని ఉమా, వంగవీటి రాధా, పిఠాపురం వర్మ సహా పలువురు నేతలు ఈ రేసులో ఉన్నారు. అయితే, రాజ్యసభ సీటు కోసం పలు మార్లు ఆశించి.. నిరాశ చెందిన పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్యకు ఈ సారి ఎమ్మెల్సీ పదవి ఖాయమైందని సమాచారం. సామాజిక సమీకరణాల్లో భాగంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక పూర్తి కావటంతో.. ఇప్పుడు మండలికి వర్ల రామయ్యను పంపాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇక, రెండో స్థానం రాయలసీమ నుంచి ఎంపిక చేయనున్నారు. అందులో భాగంగా బీటెక్ రవి, సుగవాసి ప్రసాద్ బాబు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. సుగవాసికి గతంలో ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. కాపు-బలిజ సామాజిక వర్గానికి సీమ ప్రాంతం నుంచి ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. రాయచోటి జిల్లా కేంద్ర హోదా కోల్పోవడం, రాజంపేట పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలు మూడు జిల్లాల్లో విస్తరించి ఉండటంతో ఇప్పుడు ప్రసాద బాబుకు ఇవ్వటం అవసరమని గుర్తించినట్లు చెబుతున్నారు. దీంతో.. చంద్రబాబు చివరగా ఎవరికి అవకాశం ఇస్తారనేది ఉత్కంఠ పెంచుతోంది.

## విద్యార్థులపై దాడులు.. ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిందే

**ఎంపీ రాహుల్ గాంధీ**




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. బిహార్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఏకే-47తో కాల్పులు జరిపారని, వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారనే వార్తలు వస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని, వారిని విడుదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. హామీకి విరుద్ధంగా వారిపై క్రూరమైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో విద్యార్థులపై పెల్లెట్ గన్‌లు ప్రయోగించారని, బిహార్‌లో ఏకే-47తో కాల్పులు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఢిల్లీ.. రాష్ట్రం ఏదైనా విద్యార్థుల గొంతు నొక్కివేయాలనే ధోరణే కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిజాయతీ లేనిదని తాను గతంలోనే చెప్పానని, నిజమైన సంస్కరణలు తీసుకురావడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదని రాహుల్ విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి వెనక్కి తగ్గడంతో పాటు, విద్యార్థుల గొంతు అణచివేసేందుకు అన్ని మార్గాలను ఉపయోగిస్తోందని చెప్పుకొచ్చారు. దేశంలోని విద్యార్థులందరికీ ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. విద్యార్థులపై కేసులు పెట్టడం కాకుండా, వారిపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాగా, జులై 25న బిహార్ బంద్ సందర్భంగా సివాన్ జిల్లాలో పోలీసులు ఏకే-47తో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ పోలీసు అధికారిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

## లిక్కర్ స్కాం కేసు.. చెవిరెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చుక్క ఎదురైంది. ఏపీ లిక్కర్ స్కాంలో నిందితుడు దొడ్డా వెంకట సత్యప్రసాద్‌కు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. సోమవారం ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం విచారించింది. ఈ పిటిషన్‌లో పలు సందేహాలను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏమైనా సందేహాలుంటే సరైన సమయంలో తమ అభ్యంతరాలతో కోర్టును ఆశ్రయించవచ్చని ఆ వైసీపీ నేతకు ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే దొడ్డా వెంకట సత్యప్రసాద్‌ను అప్రూవర్‌గా మార్చి.. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఈ కేసులో ఇరికించాలని చూస్తున్నారంటూ ఆ పిటిషన్‌లో వైసీపీ నేత చెవిరెడ్డి ఆరోపించారు. దొడ్డా వెంకట సత్యప్రసాద్‌కు ఇచ్చిన ముందస్తు బెయిల్ కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పి) దాఖలు చేసిన విషయం విదితమే. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, దొడ్డా వెంకట సత్యప్రసాద్‌లను అప్రూవర్‌లుగా మార్చి.. తద్వారా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ని ఇరికించేందుకు కూటమి ప్రభుత్వంతోపాటు ఈ కేసు విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) కుట్ర పన్నుతున్నాయని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే.

## ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం: పవన్ కల్యాణ్




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఏపీ పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు జరగనున్నట్లు పవన్ పేర్కొన్నారు. బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52, పచ్చి బియ్యం కేజీ రూ. 50కి అందజేయడంతో సామాన్యులకు ఊరట లభించనుందని తెలిపారు. ఏపీ ప్రజలకు అండగా ఉండేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎంవో కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. 'కూటమి ప్రభుత్వం సామాన్యుడికి అండగా నిలుస్తుందని చాటి చెప్పేలా ఏపీ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్యులకు సాంత్వన చేకూర్చేలా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపట్టడం హర్షణీయం. ఆగస్టు 1 నుంచి ఏపీలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బియ్యం అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు. బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52కు, గ్రేడ్-1 పచ్చి బియ్యం (రా రైస్) కేజీ రూ. 50కి అందించనున్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. సామాన్యులపై ధరల భారం పడకుండా కూటమి ప్రభుత్వం తరఫున ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నా. బహిరంగ మార్కెట్ ధరలను సమీక్షించి, మిల్లర్లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలను నిర్ణయించాం. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ పాలనాపరమైన నిర్ణయం సామాన్య ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని విశ్వసిస్తున్నా' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## రష్యా వ్యవసాయ భూముల పేరుతో రూ.1.10 కోట్ల సైబర్ మోసం..

రంగారెడ్డి జిల్లా: విదేశీ పెట్టుబడుల పేరుతో ఓ ప్రైవేట్ ఉద్యోగిని సైబర్ మోసగాళు బురిడీ కొట్టించారు. భారీ లాభాలు వస్తాయంటూ నమ్మించి బాధితుడి నుంచి ఏకంగా రూ. 1. 10 కోట్లు కాజేశారు. రష్యాలో వ్యవసాయ భూములు కొనుగోలు చేస్తే తొలి మూడు నెలల్లోనే భారీ లాభాలు వస్తాయని నమ్మించి, దశలవారీగా బాధితుడి నుంచి నగదు దోచుకున్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం నల్లగండ్ల హుడా కాలనీలో చోటుచేసుకుంది. నల్లగండ్ల హుడా కాలనీకి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగిని సైబర్ కేటుగాళ్లు లక్ష్యంగా చేసుకున్నారు. రష్యాలో వ్యవసాయ భూముల్లో పెట్టుబడి పెడితే 100 ఎకరాలకు తొలి మూడు నెలల్లోనే రూ. 27 లక్షల వరకు లాభం వస్తుందని ఆశ చూపారు. భూముల యాజమాన్య హక్కులు పూర్తి పారదర్శకంగా ఉంటాయని, పెట్టుబడిదారులకు వాటాల రూపంలో హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, పెట్టుబడి ప్రక్రియను ప్రత్యక్షంగా చూపించేందుకు రష్యాకు తీసుకెళ్తామని చెప్పి బాధితుడిలో నమ్మకం కల్పించారు. కేటుగాళ్ల మాటలను నమ్మిన బాధితుడు విడతల వారీగా మొత్తం రూ. 1. 10 కోట్లు బదిలీ చేశాడు. అనంతరం హామీ ఇచ్చిన లాభాలు రాకపోవడం, నిందితులు అందుబాటులో లేకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల బ్యాంకు ఖాతాలు, డిజిటల్ లావాదేవీలు, కమ్యూనికేషన్ వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. స్టాక్ మార్కెట్, విదేశీ పెట్టుబడులు, వ్యవసాయ భూములు, క్రిప్టో, షేర్లు లేదా ఇతర పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని చెప్పే అపరిచిత వ్యక్తులు లేదా సంస్థలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థల విశ్వసనీయతను అధికారికంగా ధ్రువీకరించుకోవాలని, అనుమానాస్పద ఆఫర్లు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# రోజా టైం వచ్చేసింది...?

## తిరుపతి పోలీసుల నోటీసులతో టెన్షన్




మాజీ మంత్రి, వైసీపీ కీలక నాయకురాలు ఆర్కే రోజాపై కూటమి ప్రభుత్వం ఫోకస్ చేసిందా? రెండేళ్లుగా రోజా ఎక్కడ చిక్కుతుందా? అని ఎదురుచూస్తున్న ప్రభుత్వం ఎట్టకేలకు ఆంధ్రజ్యోతి ప్రతుల దహనం కేసులో ఆమెను బుక్ చేసేలా అడుగులు వేస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. ఏప్రిల్ నెలలో ఆంధ్రజ్యోతి పత్రిక ప్రతులను దహనం చేసిన కేసులో విచారణకు హాజరుకావాల్సిందిగా తిరుపతి ఈస్ట్ పోలీసులు మాజీ మంత్రి రోజాతోపాటు వైసీపీ కీలక నేతలు మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. ఇదే కేసుకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుమారుడు మోక్షిత్ రెడ్డికి సైతం నోటీసులు జారీ చేయగా, ఆయన తిరస్కరించినట్లు చెబుతున్నారు. ప్రతిపక్ష వైసీపీకి చెందిన నేతలపై వరుసగా కేసులు నమోదు చేస్తూ అరెస్టు చేయిస్తున్న ప్రభుత్వం తాజాగా మాజీ మంత్రి రోజాపై దృష్టి పెట్టిందా? అన్న చర్చే ఎక్కువ హీట్ పుట్టిస్తోంది. ఈ నెల 30న విచారణకు రావాలని లేని పక్షంలో అరెస్టు చేయాల్సివస్తుందని పోలీసులు ఆ నోటీసులో హెచ్చరించారు. పోలీసుల నోటీసులకు భయపడేది లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ఉందని వాదిస్తున్న రోజా ఈ వ్యవహారాన్ని తేలిగ్గా తీసుకునేలా కనిపిస్తున్నారు. కానీ, రోజా విషయంలో ప్రభుత్వం సీరియస్ గానే ఉందన్న ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ పెద్దల మెయిన్ టార్గెట్ లో ఒకరైన రోజా ఎప్పుడు దొరుకుతుందా? అని ఎదురుచూస్తున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన రోజా దూకుడుగా వ్యవహరించేవారు. ప్రధానంగా అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడేవారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అసభ్యకర వ్యాఖ్యలపై పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయించింది. ఈ లిస్టులో రోజా కూడా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు హెచ్చరించినా, ప్రభుత్వం మాత్రం మాజీ మంత్రి రోజాపై అసభ్యకర దూషణలపై కేసులు నమోదు చేయలేదని అంటున్నారు. కానీ, ఆడుదాం ఆంధ్రా స్కాంలో మాజీ మంత్రిని బుక్ చేసేలా కొంతవరకు ప్రయత్నాలు జరిగాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. గత ప్రభుత్వంలో నిర్వహించిన ఆటల పోటీల్లో అవకతవకలు జరిగాయనే ఫిర్యాదులపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించింది. సుమారు రూ. 40 కోట్ల మేర దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ విజిలెన్స్ గత ఏడాది ఆగస్టులోనే ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ వ్యవహారంలోనే మాజీ మంత్రి రోజాపై చర్యలు ఉంటాయని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ, ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇక తొలిసారిగా రోజాను విచారణకు రమ్మంటూ పోలీసులు నోటీసులు జారీ చేయడమే హాట్ టాపిక్ అవుతోంది. ఈ కేసులో విచారణకు పిలిచిన తర్వాత పాత కేసులు ఏమైనా బయటకు తీసే అవకాశాలు ఉన్నాయా? అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. రాజకీయవిశ్లేషణ ఆంధ్రజ్యోతి పత్రిక ప్రతుల దహనం కేసులో మాజీ మంత్రి రోజాతోపాటు వైసీపీకి చెందిన మరో నలుగురు ముఖ్య నేతల పేర్లు ఉన్నప్పటికీ రోజాకు నోటీసులు జారీ చేయడమే ఎక్కువ టెన్షన్ పుట్టిస్తోందని అంటున్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన, ఆయన కుమారుడుతోపాటు చంద్రగిరి వైసీపీ సమన్వయకర్త మోహిత్ రెడ్డిపై ఇప్పటికే పలు కేసుల్లో విచారణ జరిగింది. కానీ మాజీ మంత్రి రోజానే తొలిసారిగా పోలీసు విచారణను ఎదుర్కొంటుండటంతో రాజకీయంగా ఈ పరిణామం ఆసక్తి రేపుతోందని అంటున్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించండి: హైకోర్టు




హైదరాబాద్ : లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) కీలక ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా తన అఫిడవిట్‌లో తెలిపారు. అయితే రంగనాథ్‌పై ఇప్పటికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని హైకోర్టు పేర్కొంది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎందుకు నమోదయ్యాయంటూ ప్రశ్నించిన ధర్మాసనం.. ఈ అంశంపై వివరణ కోరింది.

# మన్యం వీరుడి విగ్రహానికి అనాథ బతుకు..

**కాకినాడలో ఏడాదిగా నిర్లక్ష్యం!**



కాకినాడ సిటీ జూలై 27 (జి ఎస్ బి వార్త) : బ్రిటిష్ సామ్రాజాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు స్థానికంగా ఘోర అవమానం జరుగుతోంది. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడి విగ్రహం అధికారుల నిర్లక్ష్యంతో మూలకు చేరి, అనాథలా పడి ఉండటం స్థానికంగా తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని కలిగిస్తోంది. కాకినాడ రూరల్ మండలం తూరంగి బొట్టు చెరువు వద్ద ప్రధాన గేటు పక్కన అల్లూరి సీతారామరాజు విగ్రహం ఉండేది. ఆ ప్రాంతంలో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టాల్సి రావడంతో, అధికారులు ఆ విగ్రహాన్ని తొలగించి పక్కనే చెరువు ఒడ్డున పడేశారు. విగ్రహాన్ని తొలగించి సుమారు 12 నెలలు (ఒక ఏడాది) గడుస్తున్నా, తిరిగి దానిని ప్రతిష్టించే దిశగా ఏ ఒక్క అధికారికీ, ప్రజాప్రతినిధికీ సోపించకపోవడం గమనార్హం. ఈ బొట్టు చెరువు చుట్టూ రోజూ వందలాది మంది వాకర్స్, స్థానికులు వ్యాయామం, నడక కోసం వస్తుంటారు. నిత్యం ప్రజలు తిరిగే ప్రాంతంలోనే స్వాతంత్ర్య సమరయోధుడి విగ్రహం ఇలా నెలల తరబడి చెత్తాచెదారం మధ్య, దిక్కులేకుండా పడి ఉండటాన్ని ప్రజలుతీవ్రంగాతప్పుపడుతున్నారు.?తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్?దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహావీరుడికి దక్కుతున్న గౌరవం ఇదేనా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, తొలగించిన స్థానంలోనే లేదా అదే ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని అత్యంత గౌరవప్రదంగా తిరిగి ప్రతిష్టించాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# కాకినాడను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం :

**కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**




కాకినాడ సిటీ జూలై 27 జి ఎస్ బి వార్త : రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలంటే అది స్త్రీల వల్లే సాధ్యం అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అన్నారు. పరిశుభ్ర కాకినాడగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సోమవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జగన్నాథపురం బ్రిడ్జి వద్ద ప్రారంభమై ఎం.ఎస్.ఎన్. ఛారిటీస్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ మరియు మునిసిపల్ అధికారులు పెద్దఎత్తున పాల్గొని, పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడంతో పాటు, పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ బాటిళ్లను మరియు ఇంటి వ్యర్థాలను డ్రైనేజీల్లో వేయకుండా, అలాగే చెత్తను రోడ్లపై పారేయకుండా ప్రజలను అప్రమత్తం చేయడం. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేసి డోర్-టు-డోర్ కలెక్షన్ ద్వారా సేకరించడం మరియు డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం. మహిళల్లో మరింత చైతన్యం తీసుకురావడానికి ఎస్.హెచ్.జి గ్రూపులను మరియు సానిటరీ సెక్రటరీలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎవరైనా ఇంటి వద్ద చెత్తను రోడ్లపై వేస్తే, పురమిత్ర యాప్ ద్వారా లేదా మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులపై కేవలం 24 గంటల్లో సమస్యను పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.నగరంలో విద్యుత్ దీపాలు (లైటింగ్) మరియు తాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలపై కూడా తక్షణ స్పందన ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్లీన్ సిటీగా కాకినాడను ప్రథమ స్థానంలో నిలపడానికి అధికారులతో పాటు ప్రజలు కూడా అవగాహనతో మెలగాలని కోరారు.రానున్న వర్షాకాలంలో వర్షపు నీటి ద్వారా దోమలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ పృథ్వి చరణ్, సానిటరీ ఇన్స్పెక్టర్లు రాంబాబు, అడపా సత్యనారాయణ, సుదర్శన్, మాడెం ప్రసాద్, దుర్గారావు, రెడ్డి, ధర్మరాజు తదితర సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# కామరాజుపేట గ్రామ శివారులో మహిళపై దూసుకు వచ్చిన కారు

**అక్కడికక్కడే మృతి చెందిన మహిళ.**



గోకవరం జూలై 27 జి ఎస్ బి వార్త : కామరాజుపేట నుంచి రామవరం వెళ్లే మార్గ మధ్యలో రామచక్రం చెరువు వద్ద స్విఫ్ట్ డిజైర్ కారు ఎక్కట్ల సూర్య కుమారి అనే మహిళను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన మహిళ కామరాజుపేట గ్రామస్తురాలుగా పోలీసుల నిర్ధారించారు. కామరాజుపేట గ్రామానికి చెందిన ఎక్కట్ల సూర్యకుమారి వయసు 35 కులం యాదవ్.. ఉపాధి నిమిత్తం వ్యవసాయ పనులకు వెళ్లి తిరుగు వస్తుండగా రోడ్డు పక్కన ఆటో కోసం ఎదురుచూస్తున్న సమయంలో రామవరం నుంచి వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు నేరుగా మహిళపై దూసుకుపోవడంతో సూర్య కుమారి అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన మహిళతో సుమారు పదిమంది వరకు వ్యవసాయ పనులకు వెళ్లినట్లుగా తోటి మహిళలు తెలియపరుస్తున్నారు. మృతి చెందిన మహిళకు కుమార్తె ఒక కుమారుడు,అని భర్త ఎక్కట్ల సింగరయ్య కన్నీరు మున్నీరిగా విలిపించారు. స్థానికులు గోకవరం పోలీసువారికి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని కారు డ్రైవర్ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతి చెందిన సూర్య కుమారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# గోకవరంలో ఘనంగా బీఎల్ఏ-2ల సంస్థాగత సమావేశం




గోకవరంజులై 27 (జి ఎస్ బి వార్త) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీ.వీ.ఎన్ మాధవ్ గారు, కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు గారి ఆదేశాల మేరకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారి అధ్యక్షతన గోకవరం గ్రామంలోని విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్లో అదివారం జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-2ల సంస్థాగత సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్ గారు, కాకినాడ జిల్లా ఇంచార్జ్ ఆకుల శ్రీధర్ గారు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలిత అతిథులకు కంబాల శ్రీనివాసరావు గారు స్వాగతం పలికి, పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అతిథులతో కలిసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రత్యేక దృష్టి సాధించాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ల నమోదు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఫామ్ 6,ఫామ్ 7, సర్ కార్యక్రమంలో భాగంగా పలు అంశాల గురించి కార్యక్రమం పాల్గొన్న వ్యక్తులు బీఎల్ఏ-2 లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కిల గంగరాజు, గోకవరం, జగ్గంపేట, కిర్లంపూడి మండల ఇన్చార్జులు రాంబాల వెంకటేశ్వరావు, పెండెం బాబ్జి, కవి కొండల భాను శంకర్, జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండల అధ్యక్షులు, పల్లా రాము, శరకణం రాజబాబు, తోరటి వెంకన్న, నియోజకవర్గం బీఎల్ఏ-2లు పాల్గొన్నారు...

# షర్మిలారెడ్డి త్వరగా కోలుకోవాలి




గోకవరంజూలై 27 జి ఎస్ బి వార్త : పిసిసి అధ్యక్షురాలు షర్మిలా త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొండా శ్రీను భగవంతునిప్రార్థించారు మా ప్రియతమ నాయకురాలు రాజన్న ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారు త్వరగా కోలుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల సేవ చేయడానికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరి ప్రార్థిస్తున్నాను కొండా శ్రీను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ విభాగ ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గం కోఆర్డినేషన్ కమిటీ

# ఆదిత్య కళాశాలలో ఘనంగా డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి




కాకినాడ సిటీ జూలై 27 జి ఎస్ బి వార్త : భారత మాజీ రాష్ట్రపతి, "మిస్సైల్ మ్యాన్" డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను ఆదిత్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఇ.వి.ఎల్.ఎన్. నాయుడు మరియు దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఇ.వి.ఎల్.ఎన్. నాయుడు మాట్లాడుతూ "డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం విద్యార్థులు మరియు యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమైన వ్యక్తి. 'కలలు అంటే మీరు నిద్రలో కనేవి కావు... మిమ్మల్ని నిద్రపోనివ్వకుండా చేసేవే నిజమైన కలలు!' అని ఆయన నిత్యం చెబుతుండేవారు. దేశాభివృద్ధి యువత చేతుల్లోనే ఉందనేది ఆయన గాఢ విశ్వాసం. జీవితాంతం నేర్చుకోవడానికి, విద్యార్థులతో సమయం గడపడానికి ప్రాధాన్యతనిచ్చిన ఆయన... చివరి క్షణం వరకు కూడా పాఠాలు చెబుతూనే కన్నుమూశారు అని తెలియజేశారు. ఈ సందర్భంగా ?డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూభారతదేశపు క్షిపణి వ్యవస్థల అభివృద్ధి (అగ్ని, పృథ్వి) మరియు ఇస్రో, డి.ఆర్.డి.ఓ.లలో కీలకమైన పాత్ర పోషించినందునే ఆయనను 'మిస్సైల్ మ్యాన్' అని పిలుస్తారు. 2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా సేవలందించిన ఆయన, తన అసాధారణ సరళత్వం, వినయంతో ప్రజలందరికీ, ముఖ్యంగా విద్యార్థులకు అత్యంత చేరువయ్యారు. అంతరిక్ష పరిశోధన మరియు రక్షణ రంగంలో ఆయన చేసిన విశేష కృషికిగాను 1997లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారత రత్న' వరించింది. ఆయన ఆశయాలు మనందరి హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి.?ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ తేజేశ్వరరావు, అశ్విన, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కలాంకు ఘన నివాళులు అర్పించారు.

# జూలై 31 న జర్నలిస్ట్ డిమాండ్ డే విజయవంతం చేయండి..జిల్లా అధ్యక్షుడు రవి కుమార్..



కోరుకొండ జూలై 27 (జి ఎస్ బి వార్త) : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ఫెడరేషన్ పిలుపు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్జర్నలిస్ట్ ఫెడరేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్తంగా జూలై 31న నిర్వహించనున్న డిమాండ్స్ డే కు అన్ని నియోజకవర్గాలలో ఆందోళన కార్యక్రమం చేపట్టాలని తూర్పుగోదావరి జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు రవి కుమార్ పిలుపునిచ్చారు. జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాలు, మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్ట్ ల పెన్షన్ వంటి 11 అంశాలతో డిమాండ్స్ డే వినతిపత్రం జిల్లా లోని నియోజకవర్గ బాధ్యులు సంతకాలు చేసి స్థానికంగా అక్కడ వున్న అధికారులు లేదా శాసన సభ్యులకు అందజేయాలని తద్వారా జర్నలిస్టులు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలనిఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రవి కుమార్ పత్రికా ప్రకటన విడుదల చేసారు.

# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి



కాకినాడ సిటీ జూలై 27 జి ఎస్ బి వార్త : భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని కాకినాడలో శ్రద్ధాంజలి ఘటించారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరణ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వివేకానంద పార్కులోని కలాం విగ్రహానికి క్లబ్ సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు యాళ్ల రత్నారావు అధ్యక్షత వహించి, కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభ్యులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు యాళ్ల రత్నారావు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం క్రమశిక్షణ, దేశభక్తి, వినయం, కృషి, సేవాభావానికి ప్రతీక అని కొనియాడారు. యువత కేవలం కలలు కనడమే కాకుండా, వాటిని సాకారం చేసుకునే దిశగా కఠిన శ్రమ చేయాలన్న కలాం సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సాధారణ కుటుంబంలో జన్మించి దేశ సర్వోన్నత స్థానానికి ఎదిగిన కలాం జీవితం దేశ యువతకు ఎప్పటికీ చిరస్థాయి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.?వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్టూరి వీరవర ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ సాంకేతిక రంగాలకు డాక్టర్ కలాం అందించిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.?ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు యడవిల్లి మురళీధర్, సేతు మాధవరావు, కార్యదర్శి దామిశెట్టి శ్రీనివాసరావు తదితర సభ్యులుపాల్గొనికలాంకునివాళులర్పించారు.

# యువత తలచుకుంటే ప్రభుత్వాలను గద్దె దించగలవు


**జై భీమ్ భారత్ పార్టీ నేత జగ్గరపు మల్లికార్జున.**





కాకినాడ సిటీ జూలై 27 జి ఎస్ బి వార్త : నీట్ పరీక్ష నేపథ్యంలో దేశవ్యాప్తంగా యువత చేపట్టిన పోరాటంతో కేంద్ర మంత్రితో రాజీనామా చేయించవచ్చని నిరూపితమైందని జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గరపు మల్లికార్జున పేర్కొన్నారు. ఢిల్లీ నడిబొడ్డున జరిగిన ఈ చారిత్రాత్మక పోరాటాన్ని పార్టీ తరఫున ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా జగ్గరపు మల్లికార్జున్ మాట్లాడుతూ యువత తలచుకుంటే రాష్ట్రంలోనైనా, దేశంలోనైనా ఎవరినైనా గద్దె దించగలమనే సత్యాన్ని ఈ ఉద్యమం రుజువు చేసిందని ఆయన తెలిపారు.? దేశం, ప్రపంచం చూసేలా ఇంత పెద్ద ఉద్యమం జరుగుతున్నప్పటికీ మిగతా రాజకీయ నాయకుల గొంతులు మూగపోవడంపై విమర్శలు గుప్పించారు.గత 6 సంవత్సరాల నీట్ పరీక్ష రికార్డులను పరిశీలిస్తే ఇప్పటి వరకు సుమారు 93 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం అత్యంత బాధా కరమని పేర్కొన్నారు. 2026 సంవత్సరంలో విద్యార్థులు పోరాడి సాధించిన విజయాన్ని, ఆ చనిపోయిన 93 మంది విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది కేవలం నీట్ ఉద్యమం కాదని, జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న యువత ఉద్యమమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ 3-4 రోజులు ప్రత్యక్షంగా పాల్గొని విద్యార్థులకు భరోసానివ్వడం అభినందనీయమన్నారు. రాహుల్ గాంధీ, సీజేపీ (జజీూ) నాయకులు, నిరాహార దీక్ష చేసిన పెద్దలు, ఆజాద్ తదితరులందరికీ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశవ్యాప్తంగా సుమారు 270 పోటీ పరీక్షలను కేంద్రం నిర్వహించిందని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా సుమారు 12 కోట్ల 60 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారని వెల్లడించారు. కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరమై రోడ్లెక్కి పోరాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత ఆలస్యం చేయడం తగదన్నారు. ప్రజలు ఉద్యమించకపోతే ప్రభుత్వాలు స్పందించవని హెచ్చరించారు. దేశంలో సుమారు 30 రకాల పరీక్షల వ్యవస్థలు ఉండగా, కేవలం 25 రకాల పరీక్షలను మాత్రమే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' నిర్వహిస్తోందని పేర్కొన్నారు.?చైనా తర్వాత ప్రపంచంలోనే రెండవ అత్యధిక పరీక్షా కేంద్రంగా మరియు అతిపెద్ద పరీక్షా నిర్వహణ సంస్థగా ఎన్టీఏ నిలిచిందన్నారు. కేవలం 221 మంది ఉద్యోగులతో కోట్ల మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తుండటం వల్లనే లీకులు, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఇంజనీరింగ్ , యూనివర్సిటీ ప్రవేశాలు, ప్రొఫెసర్ల పరీక్షలు, సైనిక్, నావిక్ స్కూల్స్ వంటి ముఖ్యమైన పరీక్షలన్నీ ఎన్టీఏ చేతుల్లోనే ఉన్నాయని,నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షా పేపర్లు లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కష్టం వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పేపర్ లీక్ కాలేదని, ఎవరో డబ్బుల కోసం అమ్ముకున్నారంటూ కొందరు ఎంపీలు బాధ్యతారహితంగా మాట్లాడటం సరైనది కాదన్నారు. మే 12న ప్రారంభం కావాల్సిన ఉద్యమం కోసం, మే 3నే పరీక్షలు నిర్వహించినప్పటికీ, అవి మే 12న రద్దు చేయబడ్డాయన్నారు.ఢిల్లీ నడిబొడ్డున విద్యార్థులు చేసిన ఆందోళన ఫలితంగా జూలై 25న కేంద్ర మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉదయ్ శ్రీనివాస్ (ఎంపీ) వంటి పలువురు ప్రముఖుల విద్యా అర్హతలను ప్రస్తావించారు.విద్యార్థుల కష్టాలు, పోటీ పరీక్షల ఇబ్బందులు వీరికి తెలుసా అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల కోసమే కాకుండా, యువత తలుచుకుంటే కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రులు సైతం గద్దె దిగే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పాటించాలని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యువత ఐక్యంగా పోరాడాలని జగ్గరపు మల్లికార్జున పిలుపునిచ్చారు.

# పోలవరం నుంచి తూ.గో. జిల్లాలోకి పెద్దపులి ఎంట్రీ!

గోకవరం జులై 27 (జి ఎస్ బి వార్త) : గోపాలపురం మండలం కరకపాడు-నందిగూడెం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తుండటంతో 4 గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పోలవరం జిల్లా నుంచి తూర్పుగోదావరిలోకి పులి ప్రవేశించినట్లు అటవీ శాఖ సిబ్బంది పాదముద్రల ద్వారా గుర్తించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పులి కదలికలను పసిగట్టేందుకు అధికారులు ప్రత్యేకంగా ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు.





## గోకవరం సీహెచ్‌సీలో పోస్ట్‌మార్టం సేవల ప్రారంభం



గోకవరం, జూలై 27 జీఎస్బి వార్త: గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఈ రోజు నుండి పోస్ట్‌మార్టం సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. నిన్న కామరాజుపేట గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో". కుమారి (41 సంవత్సరాలు) అనే మహిళ స్విఫ్ట్ డిజైర్ కారు బలంగా ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఘటనపై గోకవరం ఎస్ఐ కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గోకవరం సీహెచ్‌సీకి తరలించారు. ఈ రోజు డాక్టర్ రామలక్ష్మి, ఫోరెన్సిక్ డీఆర్పీ డాక్టర్ చైతన్య, ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో చట్టపరమైన నిబంధనల మేరకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో గోకవరం ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. గోకవరం సీహెచ్‌సీలో పోస్ట్‌మార్టం సేవలు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలకు, పరిసర ప్రాంతాల వారికి ఈ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి.

## కార్మికుల పని దినాల పై ప్రజా సంఘాల ఆరా



యు కొత్తపల్లి జూలై 27(జి ఎస్ బి వార్త ) యు.కొత్తపల్లి మండలం మూలపేట మరియు కొత్త వాడపేట గ్రామాలలో ప్రజా సంఘాల బృందం పర్యటించి నెక్లంటి సీ ఫుడ్స్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులను కలిసి వారు పని చేస్తున్న ప్రదేశంలో సేఫ్టీ ప్రమాణాలు పాటిస్తున్నారా, ఈఎస్ఐ సదుపాయం ఉన్నదా, పీఎఫ్ సౌకర్యం ఉన్నదా, 8 గంటల పని అమలు జరుగుతుందా లేక 10 గంటలు పని చేయించుకుంటున్నారా లాంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కనీస వేతనాలు అమలు జరగడం లేదని వారి బాధను చెప్పుకోడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె.వి.వి.సత్యనారాయణ, కె.నాగేశ్వరావు, ఎమ్.లక్ష్మి, ఏ. అమ్మాజీ, ఎమ్. నూకరత్నం, కె.సీత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కా ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరానికి మెగా స్పందన

**- 563 మందికి ఉచిత వైద్య పరీక్షలు - కరోనా పట్ల భయాందోళన వద్దు...**

**అప్రమత్తత అవసరం: డాక్టర్ మొల్లేటి రామ్మోహన్ సూచన**



రాజమహేంద్రవరం, జులై 27 : హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎదురుగా ఉన్న ఆర్కా హాస్పిటల్ ఎమర్జెన్సీ కేర్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి మెగా స్పందన వచ్చిన ఉందని ఆసుపత్రి అధినేత డాక్టర్ మొల్లేటి రామ్మోహన్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో 563 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. వైద్య శిబిరానికి హాజరైన వారికి గుండె, ఊపిరితిత్తులు, ఎముకలు, జీర్ణకోశ సంబంధమైన సమస్యలకు వైద్య నిపుణులు ఉచితంగా సలహాలు, సూచనలు చేశారని తెలిపారు. అవసరమైన వారికి 50 శాతం రాయితీతో ఆరోగ్య పరీక్షలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు సీ.ఈ.ఓ. గారపాటి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మొల్లేటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందులోను తూర్పుగోదావరి జిల్లాలో కరోనా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అయితే ప్రస్తుతం ఉన్న వైరస్ పట్ల అంత అంత భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. అలా అని కరోనా వైరస్ పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. జ్వరం, దగ్గు, జలుబు,ఒళ్ళు నొప్పులు ఉంటే ఒకసారి వైద్యుల్ని సంప్రదించి మందులను వినియోగించుకోవాలని,అవసరమైతే వారు క్వారంటైన్ ఉండాలని ఆయన సూచించారు.

## 29న శ్రీ మహాలక్ష్మి సహిత చండీహోమం



రాజమహేంద్రవరం, జులై 27 : ఆషాఢ పౌర్ణమి సందర్భంగా వైశాఖపౌర్ణమి శ్రీ మహాలక్ష్మి సహిత చండీహోమం జరగనుంది. బ్రహ్మ శ్రీ వడలి కుమార్ శర్మ ఆధ్వర్యంలో విశేషముగా ఆస్తిక భక్తజనులకి అందుబాటు ప్రదేశమైన కోలమూరులోని శ్రీ పద్మాక్షి నగర్ లో ఉన్న హెచ్ పి పెట్రోల్ బంకు దగ్గర యాగశాల వద్ద జరుగుతుంది. ఉదయం 8.00 లకు సంకల్పము, మండపారాధన, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠాపన,సకల విఘ్నములు నివృత్తికి - లక్ష్మీగణపతి, జాతకదోషాలు, గోచార రీత్యా, గ్రహశాంతికి - నవగ్రహ, దారిద్ర్య నివృత్తి కి-శ్రీ మహాలక్ష్మి కమలాలయ హోమము, సర్వ అరిష్టనివృత్తికి - శ్రీ చండీహోమము, ఐశ్వర్య ప్రాప్తికి - చంద్రమౌళీశ్వరుడుకి యజమానులచే మహాన్యాసపూర్వక ఏకవారుద్రాభిషేకము ప్రతి పౌర్ణమికి జరుగుతుంది.అనంతరం పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ చేయనున్నారు.వ్యాపార, ఉద్యోగ, గృహ అశాంతి తొలగిపోయానని,సామూహిక లలిత సహస్ర పారాయణ, కనకధారా స్తోత్ర పారాయణ కూడా ఉంటుందన్నారు. ఈ సదావకాశమును అందరు సద్వినియోగ పరుచుకొని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి భగవత్ అనుగ్రహము పొందాలని వడలి కుమార్ శర్మ కోరారు.

## “డ్రగ్స్ వద్దు బ్రో “అంటూ యువతకు పోలీసులు అవగాహన



యు కొత్తపల్లి జూలై 27(జి ఎస్ బి వార్త ) : ఉప్పాడ బీచ్ రోడ్ లో , పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో “డ్రగ్స్ వద్దు బ్రో” పేరుతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పాడ మరియు పరిసర ప్రాంతాలలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాను అరికట్టేందుకు ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత దారితప్పి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, తల్లిదండ్రులకు మరియు సమాజానికి భారంగా మారుతున్నారని తెలిపారు.డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు ముందస్తు సమాచారాన్ని పోలీస్ శాఖకు అందించి ప్రభుత్వం ప్ర, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్ ఐ వెంకటేష్ స్థానిక పోలీసు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి విద్యాధికారిబుర్రా వేణుగోపాల్ పదవీవిరమణ



యు కొత్తపల్లి జూలై 26 (జి ఎస్ బి వార్త ) కొత్తపల్లి మండల విధ్యాశాఖాదికారి (1) పదవీవిరమణ మహోత్సవంఆదివారం సురక్ష కళ్యాణ మండపంలో జరిగింది. కొత్తపల్లి మండల విద్యాధికారిగా సేవలందిస్తున్న బుర్ర వేణుగోపాల్ ఈయన 31వ తేదీన పదవీ విరమణ కానుండగా ఆదివారం ఉపాధ్యాయులు వేణుగోపాల్ పదవి విరమణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన మండల విధ్యాశాఖాధికారులు, విద్యాధి కారి స్నేహితులు,జిల్లా ఉప విధ్యాశాఖాదికారులు పాల్గొన్నారు.మండలం నుండి పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు హజరై వేణుగోపాల్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. తొలత వేణుగోపాల్ తో కలిసి పని చేసిన సహచర ఉపాధ్యాయులు వేణుగోపాల్ ఆదినుండి మంచి ఆలోచన జ్ఞానంతో ముందుండేవారని ఖాళీ సమయంలో చిత్రలేఖనతో కాలం గడిపే వారని పేర్కొన్నారు. ఉద్యోగ ధర్మంలో భాగంగా ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదని పదవి విరమణ అనంతరం ఆయన కుటుంబంతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు స్దానిక నాయకులు రావు చిన్నారావు,, ఆనాల సుదర్శన్,సురక్ష ఆసుపత్రి అధినేత జ్యోతుల శ్రీనివాసు ఎంఈఓ ను సత్కరించారు ఈ సందర్భంగా తెలుగునాడు ఉ పాధ్యాయ సంఘం యం ఈ ఓ వేణుగోపాల్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపింది.టి యన్ యు స్ నాయకులు సిద్దాంతపు బెన్ జాన్సన్ , టి పెద్దబ్బాయి, సవరం వీర్రాజు,సత్యనారాయణ పాల్గొన్నారు.

## 29న ఆధ్యాత్మిక పీఠంలో గురు పౌర్ణమి కి రంగం సిద్ధం

పిఠాపురం జూలై 26(జి ఎస్ బి వార్త )పిఠాపురం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా స్వామి అధ్యక్షతన ఈనెల 29న గురుపౌర్ణమి మహా సభ వైభవం గా నిర్వహించబడుతుందని తెలియచేసారు.బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపి అయిన పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా స్వామి దివ్యమైన పాదాలకు గులాబీ రేఖలతో సభ్యులు అందరూ పాదపూజ కార్యక్రమం నిర్వహిస్తారని ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్థామన్నారు సుమారు 5 వేల మంది సభ్యులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు కార్యక్రమానికి వచ్చిన వేలాది మందికి ఉచిత భోజన సౌకర్యం కల్పించడం జరిగినదని ఈ కార్యక్రమానికి మీరు వచ్చి, కార్యక్రమ విశిష్టతను విశ్వ మానవాళికి తెలియచేసి, పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా స్వామి మహోన్నతమైన శుభాశీస్సులు పొందాలని పిలుపు నిచ్చారు.

## ఇంటింటికీ టీడీపీ" అంటూ ప్రచార నాటకానికి తెరలేపారు-

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ**



ముమ్మిడివరం జులై28( జియస్ బి వార్త)ప్రజలను ఏమి ఉద్ధరించారని ఇంటింటికి టిడిపి మొదలుపెట్టారు. కూటమి ప్రభుత్వం గత 20 నెలల పాలనలో ప్రజలకు చేసిన ఘోరమైన నమ్మకద్రోహాన్ని, విఫల పాలనను కప్పిపుచ్చుకునేందుకే నేటి నుంచి 45 రోజుల పాటు “ఇంటింటికీ టీడీపీ” అంటూ ప్రచార నాటకానికి తెరలేపారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ తీవ్రంగా మండిపడ్డారు. గడిచిన ఈ కాలంలో ప్రజలకు మేలు చేసింది శూన్యమని, ఎన్నికల్లో ఇచ్చిన ‘సూపర్-6’ హామీలన్నీ ‘సూపర్ దగా’గా మారాయని, అసలు ఏ ముఖం పెట్టుకుని టీడీపీ నేతలు ప్రజల గడప తడతారని ఆయన నేరుగా నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కూటమి నాయకులు... ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామన్న తల్లికి వందనం పథకంలో కోత విధించి మోసం చేశారు.., మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో కేవలం పల్లె బస్సులకే కేటాయించడం దారుణం.. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అని చెప్పి కేవలం ఒకసారి మాత్రమే మహిళలను మోసం చేశారు..నిరుద్యోగులకు నెలకు ?3,000 భృతి, రైతులకు ఇస్తామన్న ?20,000 ఆర్థిక సాయాన్ని ఎందుకు పక్కన పెట్టారో సమాధానం చెప్పాలని కాశి రామకృష్ణ డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు నేరుగా, పారదర్శకంగా అందితే... నేటి కూటమి పాలనలో పథకాలకు దొంగ కోతలు వేస్తూ, విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్నుల బాదుడుతో సామాన్యుడి నడుం విరుస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం పేరుతో మద్యం, ఇసుక, ల్యాండ్ మాఫియా రాజ్యమేలుతోందని, కొండెక్కిన నిత్యావసరాల ధరలతో పేదలు, మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ తెచ్చిన నాడు-నేడు పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు క్షీణించాయని, ఆరోగ్యశ్రీ నిధులు నిలిపివేయడంతో ఉచిత వైద్యం అందక పేద ప్రజలు అల్లాడిపోతున్నారని విమర్శించారు. శాంతిభద్రతలు పూర్తిగా పడకేసి, రెడ్ బుక్ రాజ్యాంగంతో ప్రత్యర్థులపై కక్షసాధింపు చర్యలకే పరిపాలన పరిమితమైందని దుయ్యబట్టారు. 45 రోజుల పాటు గడప గడపకూ వస్తున్న టీడీపీ నాయకులను తమ ఇంటికి రావాల్సిన లబ్ధి ఏమైందో, పెరిగిన ధరలు, విద్యుత్ భారాలపై ప్రతీ ఒక్కరూ నిలదీయాలని, కూటమి ప్రభుత్వం ఎంత పచ్చ ప్రచారం చేసుకున్నా ఈ అబద్ధాల పాలనకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు..

## కాపులకు న్యాయం చేసింది చంద్రబాబే.. పార్టీని డ్యామేజ్ చేయొద్దు.



కాకినాడ సిటీ జూలై 27 జి ఎస్ బి వార్త : 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమికి కాపు ఉద్యమమే కారణమంటూ మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ తీవ్రంగా ఖండించారు.బోండా ఉమా వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని, ఆ అభిప్రాయాలను పార్టీకి అంటగట్టవద్దని స్పష్టం చేశారు. నాయకులు వాస్తవాలు మాట్లాడాలని, అబద్ధాలు చెప్పి కన్నతల్లి లాంటి పార్టీకి నష్టం కలిగించేలా, డ్యామేజ్ చేసేలా ప్రవర్తించవద్దని ఆయన హితవు పలికారు.2014 ఎన్నికలకు ముందు పిఠాపురంలో కాపులను బీసీల్లో చేరుస్తామని చంద్రబాబు ఇచ్చిన మాటకు అనుగుణంగా అధికారంలోకి రాగానే కమిటీని ఏర్పాటు చేశారు. కాపు కార్పొరేషన్ ద్వారా ఏకంగా రూ. 3100 కోట్లు ఆ వర్గం కోసం ఖర్చు చేశారు. కాపుల స్వయం ఉపాధి కోసం రూ. 400 కోట్లు అందించారు. టీడీపీ ప్రభుత్వంలోనే కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అలాగే, 4500 మంది కాపు విద్యార్థులకు విదేశీ విద్యను అభ్యసించే అవకాశాన్ని చంద్రబాబు కల్పించారు. ముద్రగడ పద్మనాభం గారి దీక్ష విరమణ సమయంలో ప్రభుత్వం తరపున వెళ్లిన బృందంలో తాను కూడా ఉన్నానని, చంద్రబాబు అత్యంత మంచి ఉద్దేశంతోనే ఆయన దీక్ష విరమించేలా విశేష కృషి చేశారని వర్మ గుర్తుచేశారు. కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు మోసం చేస్తే, ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి ‘ఒక్క ఛాన్స్’ పేరుతో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కాపులను నిలువునా వంచించారు. గత ప్రభుత్వంలో కాపులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా కాపు భవనాల నిర్మాణాలను ఎక్కడికక్కడ నిలిపివేశారు. కాపు కార్పొరేషన్ దరఖాస్తులను రద్దు చేయడంతో పాటు, విదేశీ విద్యను నిలిపివేసి 1200 మంది విద్యార్థులకు అన్యాయం చేశారు. సచివాలయ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఎత్తేసి 1,400 మంది యువత పొట్టగొట్టారు. చివరకు జగ్గంపేట సభలో కాపులకు తాను ఏమీ చేయలేనని జగన్ చేతులెత్తేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.2019 ఎన్నికల్లో పార్టీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని, కాపు ఉద్యమం వల్ల పార్టీ ఓడిపోలేదని వర్మ కుండబద్దలు కొట్టారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని కూడా లేని పరిస్థితుల్లో చంద్రబాబు బస్సులోంచే పరిపాలన సాగించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని కొనియాడారు.ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వ బడ్జెట్‌లో కాపుల సంక్షేమం కోసం ఏకంగా రూ. 4,844 కోట్లు కేటాయించారని, నాయకులు ఈ వాస్తవాలను ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని వర్మ ప్రశ్నించారు. గత ప్రభుత్వం కాపులకు ఏమీ చేయలేదన్న నిజాన్ని, చంద్రబాబు కాపులకు చేసిన మేలును ప్రజల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపైనా ఉందన్నారు. ఏ నాయకుడైనా తమ వ్యక్తిగత ఎజెండాను పార్టీ మీద రుద్దడం మానుకోవాలని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

## చోడిశెట్టి నాగభూషణం కుటుంబానికి మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ పరామర్శ



యు.కొత్తపల్లి జూలై 27(జి ఎస్ బి వార్త ) : కాకినాడ మాజీ ఎంపీ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వంగా గీత విశ్వనాథ్ దివంగత చోడిశెట్టి నాగభూషణం కుటుంబ సభ్యులను వారి నివాసంలో సోమవారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియ చేశారు .ఈ సందర్భంగా వంగ గీత విశ్వనాధ్ మాట్లాడుతూ నాగభూషణం మృదుస్వభావి, ఆప్యాయతకు మారుపేరు, వివాదరహిత వ్యక్తిత్వానికి చిరునామా అని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మెలుగుతూ, నిజాయితీ, వినయం, సేవాభావంతో అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకే కాకుండా స్నేహితులు, బంధువులు, పరిచయస్తులకు కూడా తీరని లోటన్నారు.నాగభూషణం సతీమణి సత్యవతికి మనో ధైర్యం చెబుతూ,ఈ విషాదాన్ని అధిగమించి కుటుంబ సభ్యుల అండతో మనోధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ వ్యాపార బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని ప్రోత్సహించారు. కుమారులు సురేష్, సతీష్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ, తండ్రి అనారోగ్య సమయంలో ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్యం అందించేందుకు కుమారులుగా చేయాల్సిన ప్రతి బాధ్యతను ఎంతో అంకితభావంతో నిర్వర్తించారని ప్రశంసించారు. చివరి వరకు చేసిన ప్రయత్నాలు ఆదర్శనీయమని పేర్కొంటూ, ఎలాంటి ఆత్మన్యూనత భావానికి లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా ఉప్పాడ సారీస్, సాసా రెస్టారెంట్ వ్యవస్థాపకులు సురేష్, సతీష్‌లకు ఆమె మనోధైర్యం చెప్పారు. ఈ విషాదం నుంచి త్వరగా కోలుకుని కుటుంబ, వ్యాపార కార్యకలాపాలను పునఃప్రారంభించాలని ఆకాంక్షించారు.వంగా గీతతో పాటు వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు కూడా నాగభూషణం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి దొరబాబు, జ్యోతుల చక్రబ్బాయి,ఆనాల సుదర్శన్,రావుల మాధవరావు, కొత్తెం దత్తుడు, ఎంపీపీ కారే సుధా శ్రీనివాసరావు, జ్యోతుల బాబులు, కిరణ్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని, శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.

వార్త





# సినీ కబుర్లు

## వెంకీ ఆదర్శ కుటుంబం గ్లింప్స్.. ఎలా ఉందంటే..




విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఆదర్శ కుటుంబం-హౌస్ నెం. 47 సినిమా నుంచి కొత్త గ్లింప్స్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ పోషిస్తున్న చిట్టిబాబు పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ మేకర్స్ ఒక ఫన్ వీడియోను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు క్యారెక్టరైజేషన్, డైలాగ్ డెలివరీ చూస్తుంటే వెంకీ మార్క్ కామెడీ మళ్లీ స్క్రీన్ మీద చూడబోతున్నామని అర్థమవుతోంది. అప్పుడే కొత్తగా ఇల్లు చూస్తున్న జంటగా వెంకీ శ్రీనిధి కనిపించారు.? కిచెన్ లో ఏసీ.. నువ్వు వంట చేసేటప్పుడు ఏసీ వేసుకుని హ్యాపీగా చేసుకోవచ్చు కదా అని హీరోయిన్ శ్రీనిధి శెట్టి సరదాగా అంటుంది. దానికి వెంకటేష్ చాలా స్టైలిష్ గా ఎస్, ఐ యామ్ ది మ్యాన్ ఆఫ్ ది హౌస్ అని చెప్పడం హైలెట్ అవుతోంది. వాషింగ్ మిషన్ కూడా ఉంది కాబట్టి నీకు పని బాగా తగ్గిపోయినట్లే అని వెంకటేష్ ఫీల్ అవుతుంటాడు. నిజానికి ఇంట్లో వంటల నుంచి బట్టలు ఉతకడం వరకు అన్నీ అతనే చేసుకుంటూ, తనను తాను బాస్ గా ఫీల్ అయ్యే క్యారెక్టర్ లో వెంకీ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రఘు బాబుతో వెంకటేష్ చెప్పే డైలాగ్స్ సినిమాకు మరో హైలైట్. ఇంట్లో ఎవరేం పని చేసినా నచ్చదని, అందుకే అన్నీ తానే చూసుకుంటానని చిట్టిబాబు అనడం.. దానికి రఘు బాబు కౌంటర్ ఇస్తూ, ఆవిడకు ఏమీ రాదు కాబట్టి అన్నీ మీరే చేసుకుంటారని అర్థమైంది అనడం చూస్తుంటే కామెడీ యాంగిల్ ను గట్టిగానే టచ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిన్న డైలాగ్ ఎక్స్ఛేంజ్ తోనే సినిమాలో హీరో క్యారెక్టర్ ఎంత ఎంటర్టైనింగ్ గా ఉండబోతోందో త్రివిక్రమ్ హింట్ ఇచ్చారు. అలాగే నారా రోహిత్ ఆదర్శ కుటుంబం అని చెప్పడం మరో హైలెట్. అతని పాత్ర సినిమా కథలో చాలా కీలకం అని తెలుస్తోంది. ఇందులో వెంకటేష్ ఇద్దరు పిల్లల తండ్రిగా ఒక సాధారణ కుటుంబ పెద్ద పాత్రలో కనిపించనున్నారు. భార్య స్వర్ణ పాత్రలో శ్రీనిధి శెట్టి నటిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్ చూస్తుంటే స్క్రీన్ మీద ఏదో కొత్త మ్యాజిక్ చేయబోతున్నారనిపిస్తోంది. ఇక సినిమా కథలో ఎప్పుడూ ఇంటి పనులతో బిజీగా ఉండే ఒక సగటు భర్త పాత్రలో వెంకటేష్ కనబరిచిన హావభావాలు ప్రతి ఒక్కరికీ ఈజీగా కనెక్ట్ అవుతాయి. నెక్స్ట్ అప్డేట్ గా శ్రీనిధి శెట్టికి సంబంధించిన స్వర్ణ క్యారెక్టర్ ను కూడా పూర్తి స్థాయిలో పరిచయం చేయబోతున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో యువిన పార్వతి సంపూర్ణ పాత్రలో, రాజ్ ప్రజ్వల్ శర్వ పాత్రలో అలరించనున్నారు. ఫ్యామిలీ ఎలిమెంట్స్ తో పాటు మంచి యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ ప్రాజెక్ట్ ను ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మాక్సిమం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ టీమ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా ఫాస్ట్ గా కంప్లీట్ చేస్తోంది. చాశ్రీంశీ =ఘుఽ – ఈసారి మణిరత్నం ప్రేమ.. కొత్తగా ఉంటుందా??గతంలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి కల్ట్ క్లాసిక్ సినిమాలకు త్రివిక్రమ్ రైటర్ గా పని చేసి వెంకటేష్ కు బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చారు. ఇప్పుడు స్వయంగా త్రివిక్రమ్ డైరెక్టర్ గా ఈ ఆదర్శ కుటుంబం చిత్రాన్ని రూపొందిస్తుండటంతో ఆడియన్స్ లో ఎక్స్పెక్టేషన్స్ భారీగా ఉన్నాయి. అక్టోబర్ 2న థియేటర్లలోకి రానున్న ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ దగ్గర ప్రేక్షకులకు ఎలాంటి ఎక్స్ పీరియన్స్ ఇస్తుందో చూడాలి.

## కమల్ హాసన్ కెరీర్‌లో సర్ప్రైజింగ్ ఛేంజ్!





లోకనాయకుడు కమల్ హాసన్ లైనప్‌లో కీలకమైన మార్పు చేసినట్లు తెలుస్తోంది. కమల్ తదుపరి ప్రాజెక్ట్ విషయంలో అనూహ్య నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అనుకున్న దానికంటే ముందుగా మరో టాలెంటెడ్ డైరెక్టర్‌కు కమల్ అవకాశం ఇవ్వడం కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. గత నివేదికల ప్రకారం కమల్ హాసన్ తన తదుపరి చిత్రాన్ని ప్రముఖ స్టంట్ మాస్టర్లు, దర్శకుల ద్వయం అయిన అన్బరివ్ దర్శకత్వంలో ప్రారంభిస్తారని అంతా భావించారు. దీంతో ఈ క్రేజీ కాంబినేషన్‌పై ప్రేక్షకులలో ..సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఊహించని విధంగా ఈ ప్రాజెక్ట్ కొంతకాలం పాటు వాయిదా వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో –వీర ధీర సూరన్– వంటి చిత్రంతో ఇటీవల ప్రేక్షకులను ఆకట్టుకున్న దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ ప్రాజెక్ట్ అనూహ్యంగా ముందుకు వచ్చింది. కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలందిస్తూ టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న అరుణ్ కుమార్ దర్శకత్వంలోనే కమల్ హాసన్ తదుపరి చిత్రాన్ని పట్టాలెక్కించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ ప్రీ–ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయని సమాచారం. అరుణ్ కుమార్ గతంలో 'సేతుపతి', 'చిత్త', 'వీర ధీర సూరన్' వంటి వైవిధ్యమైన సినిమాలను తెరకెక్కించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆయన టేకింగ్, సహజమైన కథాకథనాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తాజాగా కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో జతకడుతుండటంతో ప్రాజెక్ట్పై అంచనాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అయితే అన్బరివ్ దర్శకత్వంలో రావాల్సిన సినిమా పూర్తిగా రద్దయినట్లు కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. అరుణ్ కుమార్ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాతే యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా పట్టాలెక్కే ఛాన్స్ ఉంది. వీటితో పాటు కమల్ హాసన్ చేతిలో కొన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. –కల్కి పార్ట్ 2– చిత్రంలో కమల్ కీలక పాత్రలో నటిస్తుండగా, మరో సీనియర్ దర్శకత్వంలో రానున్న కెహెచ్ – ఆర్కే ప్రాజెక్ట్ కోసం కూడా సిద్ధమవుతున్నారు. మొత్తానికి వయసుతో పని లేకుండా వరుస సినిమాలను అంగీకరిస్తూ నటుడిగానూ నిర్మాతగానూ దూసుకుపోతున్నారు. ఈ షెడ్యూల్ మార్పుతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వైవిధ్యమైన కంటెంట్‌ను తీసుకురావడానికి కమల్ సిద్ధమ వుతున్నారు. అనుభవజ్ఞుడైన నటుడు, ట్రెండింగ్ డైరెక్టర్ కలయికలో రాబోతున్న సినిమాలు టాలీవుడ్, కోలీవుడ్ బాక్స్ ఆఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయో చూడాలి.

## నేడే రామ్ చరణ్ మణికట్టు కు శస్త్రచికిత్స!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఆరోగ్యం పట్ల అభిమానుల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. గత కొంతకాలంగా వాయిదా పడుతూ వచ్చిన చరణ్ మణికట్టు శస్త్రచికిత్స నేడు కోయంబత్తూరులోని ప్రఖ్యాత గంగా ఆసుపత్రిలో జరుగుతుంది. రామ్ చరణ్ వృత్తిపరమైన బాధ్యతలకు కట్టుబడి సినిమా ప్రచార కార్యక్రమాలు ముగిసే వరకు సర్జరీని పక్కన పెట్టారు. తాజాగా వైద్యుల సూచనల మేరకు ఎట్టకేలకు నేడు చరణ్ శస్త్రచికిత్సకు సిద్ధమయ్యారు. –పెద్ది– చిత్ర షూటింగ్ సమయంలో రామ్ చరణ్‌కు మణికట్టు గాయం అయిన విషయం తెలిసిందే. కీలకమైన యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ సమయంలో గాయం తగిలినప్పటికీ సినిమాపై ఉన్న అంకితభావంతో షూటింగ్‌ను పూర్తి చేశారు. అలాగే సినిమా విడుదలైన తర్వాత జరిగిన ప్రచార కార్యక్రమాలలోనూ ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా పాల్గొని చిత్ర విజయానికి అంకితభావంతో పనిచేశారు. ఆ పనులన్నీ పూర్తవ్వడంతో నేడు శస్త్ర చికిత్సకు రెడీ అయ్యారు. ఈ శస్త్రచికిత్స నిమిత్తం ఆదివారం రామ్ చరణ్ సతీమణి ఉపాసన, మెగాస్టార్ చిరంజీవి, సురేఖతో పాటు కుటుంబ సభ్యులందరూ ప్రత్యేక విమానంలో కోయంబత్తూరు చేరుకున్నారు. శస్త్రచికిత్స సమయంలో రామ్ చరణ్‌కు మానసిక స్థైర్యాన్ని అందించేందుకు కుటుంబ సభ్యులంతా దగ్గరుండి మద్దతుగా నిలవడం విశేషం. మెగా కుటుంబంలో ప్రతి కీలక సమయంలోనూ ఒకరికొకరొండరు అండగా నిలవడానికి ఈ ఘటన మరో నిదర్శనంగా నిలిచింది. కోయంబత్తూరులోని గంగా ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్య రంగంలో దేశవ్యాప్తంగా అత్యున్నత ఖ్యాతిని గడించింది. ఈ ఆసుపత్రికి చెందిన ప్రఖ్యాత ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ రాజశేఖర్ నేతృత్వంలోని అత్యంత అనుభవజ్ఞులైన వైద్యుల బృందం రామ్ చరణ్‌కు శస్త్రచికిత్సను నిర్వహిస్తోంది. చాశ్రీంశీ =ఘుఽ – వెంకీ ఆదర్శ కుటుంబం గ్లింప్స్.. ఎలా ఉందంటే.. అత్యాధునిక వైద్య సాంకేతికత కలిగిన కేంద్రంలో సర్జరీ జరుగుతుండటంతో శస్త్రచికిత్స విజయవం తమవుతుం దనే ధీమాతో వైద్యులు ..కుటుంబ సభ్యులు ఉన్నారు. చిన్నపాటి గాయాలను సైతం లెక్కచేయకుండా సినిమా కోసం కష్టపడే స్వభావం ఉన్న రామ్ చరణ్ పూర్తిగా కోలుకున్న తర్వాతే మళ్లీ తదుపరి చిత్రాల షూటింగ్స్‌లో పాల్గొంటారు. ఈ విశ్రాంతి కాలం ఆయనకు పూర్వ వైభవాన్ని తెచ్చిపెట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. నేడు జరుగుతున్న శస్త్రచికిత్స విజయవంతంగా ముగిసి రామ్ చరణ్ త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సినిమా లతో ప్రేక్షకుల ముందుకు రావాలని మెగా అభిమానులు కోరుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చరణ్ శ్రేయోభిలాషులు, ప్రముఖులు త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షిస్తున్నారు.

## 52 ఏళ్ల నటుడికి కుమార్తె..51 ఏళ్ల హీరోకి ప్రియురాలు!




మాలీవుడ్ బ్యూటీ మమిత బైజు జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అనతి కాలంలోనే అమ్మడు నటిగా సక్సెస్ అయింది. యువతలోనే క్రేజీ బ్యూటీగా పాపులర్ అయింది. దీంతో సౌత్ లో అమ్మడికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. తెలుగు సినిమాలు చేయకపోయినా? ఇక్కడా అభిమానుల్ని సంపాదించుకుంది. అయితే అమ్మడి జర్నీ తాజాగా ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. ఇటీవలే మమిత నటించిన –జననాయగన్– ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో విజయ్ కుమార్తె పాత్రలో నటించింది. అయితే సినిమాలో మమిత బైజు పాత్రకు సరైన రైటింగ్ దక్కకపోవడం.. ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో గుర్తింపు లభించకపోవడం కొంత నిరాశను మిగిల్చింది. భగవంత్ కేసరి– చిత్రంలో శ్రీలీల పాత్రతో పోలిస్తే ఈ పాత్ర బలహీనంగా ఉందనే విమర్శలు వస్తున్నాయి. విజయ్ లాంటి స్టార్ హీరో చిత్రంలో నటించినా? ఆమె నటనకు తగినంత ప్రాధాన్యత దక్కలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడిప్పుడే ఆ నిరాశ నుంచి అమ్మడు తెరుకుంటుంది. ప్రస్తుతం సూర్య హీరోగా నటిస్తున్న –విశ్వనాథ్ అండ్ సన్స్– చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఇక్కడ విశేషం ఏమిటంటే? 51 ఏళ్ల వయసున్న సూర్య సరసన ప్రేయసిగా (రొమాంటిక్ జోడీగా) నటిస్తుండటం. చిత్రంలో సూర్య, మమిత బైజుల మధ్య వయసు వ్యత్యాసంతో కూడిన ప్రేమకథ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని సమాచారం. అయితే విజయ్ కుమార్తెగా నటించిన నటి సూర్యకు లవర్ గా నటించడమే ఆసక్తికరం. ఓ సారి వీరి వయసులు చూస్తే? విజయ్ కు 52 ఏళ్లు కాగా మమితా బైజుకు 25 ఏళ్లు. కాబట్టి కుమార్తె పాత్రకు సరిపోతుంది. కానీ సూర్య కి 51 ఏళ్లు. కానీ ప్రియారాలి పాత్రకు సెట్ అవ్వడమే? ఆసక్తికరం. అయితే ఈ సినిమా స్టోరీ వయసు వ్యత్యాసం నేపథ్యంలో సాగే కథ కావడంతో? ఆ పాత్రకు సెట్ అవుతుంది. మరి ఆ రోల్ ఎలా ఉంటుంది? దర్శకుడు ఎంత కన్విన్సింగ్ గా చెబుతాడు? అన్నది చూడాలి. అందులో ఎక్కడా తేడా వచ్చినా మళ్లీ విమర్శలు తప్పవు. ఇది మమితా బైజుకు మరింత నెగిటివ్ గా మారుతుందనడంలో సందేహం లేదు. ఇప్పటికే హీరో–హీరోయిన్ మధ్య వయసు బ్యాలెన్స్ కాకపోతే తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా నిందలు పడాల్సి వస్తోంది. –ధురంధర్– సినిమాలో రణవీర్ సింగ్–సారా అర్జున్ ఇలాంటి విమర్శలు ఎదుర్కున్న సంగతి తెలిసిందే.



మెరిసే నీలిరంగు దుస్తుల్లో
ఆంచల్ ముంజా ల్
ఆకట్టుకుంటోంది

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Police Pause Screening of Vijay's Jana Nayagan Over Children's Presence



As Preferred Source On Sunday, a screening of Thalapathy Vijay's Jana Nayagan faced a sudden disruption in Chennai because the film carries an 'A' certificate. A moviegoer shared on social media that the film was paused for 10 minutes when police entered the hall after noticing children inside, as an 'A' certified film is strictly meant for adults. The movie resumed after the families left the theatre, and the management announced a refund for them.Meanwhile, Jana Nayagan is performing well in theatres and is inching closer to the Rs 200 crore club, which it is likely to reach by the end of its opening weekend. Directed by H. Vinoth, the film also stars Bobby Deol, Pooja Hegde, and Mamitha Baiju in key roles.

## CRPF to Conduct 'Post-Event Assessment' After Pellet Gun Use Allegations



As Preferred Source Central Reserve Police Force (CRPF) Director General Gyanendra Pratap Singh on Monday said a "professional post-event assessment" would be conducted into the action taken by Rapid Action Force (RAF) personnel against anti-NEET protestors as the "agitation is called off, and assembled people have dispersed." Speaking to ANI in its first response after the allegation on the RAF for using pellet guns on protestors during the March 20 towards Parliament, Singh said the force headquarters will present its official view after the conclusion of the "assessment". The RAF is a specialised wing of the Central Reserve Police Force (CRPF) trained for riot control, crowd management, and handling civil unrest. "Now, since agitation has been called off, and assembled people have dispersed, we would make a professional post-event assessment, as we do after every major assignment, and then let you know the view of the force headquarters," Singh told ANI. Conducting a "professional post-event assessment" after every major operation is part of the CRPF's Standard Operating Procedure (SOP). The review will evaluate all aspects of the RAF's response and the overall operation.The assessment would review the circumstances under which pellet guns were used and the conditions that led to the action taken against protestors.

The professional post-analysis began to assess the detailed reasons of the RAF, which is alleged to have used pellet guns that reportedly led to injuries to several protestors.Another official said the analysis will assess the "sequence of events and whether the use of the pellet guns was in accordance with established protocols."Another official said a detailed report will be prepared and submitted after the assessment is completed. The findings are expected to clarify the circumstances surrounding the alleged use of pellet guns.

"The assessment is part of routine measures adopted after the end of any major assignment handled by the force (CRPF and its wings). It is a post-event analysis which will soon be shared with the headquarters-level after its completion," said the official requesting anonymity. Calling it an internal "professional assessment" of the alleged use of pellet guns in the Connaught Place area during the Parliament March on July 20, the official said, "initial findings are known, but a final report will be available only after a comprehensive investigation and review."

The sources further said that more than 47 RAF personnel deployed in the Connaught Place area were also injured during the Parliament March, with some of them sustaining serious injuries. They said the Delhi Police and the RAF used tear gas, baton charges, and other crowd-control measures to manage the situation during the march carried out by the protestors. Several protestors claimed to have suffered grievous injuries due to the use of pellet guns as part of the action taken by the RAF and the Delhi Police, as these forces were deployed for crowd control to maintain law and order in the national capital.

## CJP Presses Centre to Keep Promises After Post-Protest Detentions



Two days after calling off its 36-day nationwide agitation over the NEET paper leak, the Cockroach Janta Party (CJP) on Monday urged the Centre to "immediately honour" the assurances given to protesters, alleging that students and supporters were being detained in several states despite the government's commitments. In a statement, the CJP expressed concern over reports of students and other protesters being "targeted, detained or arrested" by state agencies, particularly in Assam, West Bengal and Bihar. It said the protest was withdrawn only after the Government of India assured the organisation that no punitive action would be taken against any protester in BJP- or NDA-ruled states, calling the reported detentions a "matter of grave concern."

The organisation said its legal team was already coordinating with lawyers in the affected states to secure the release of those detained and provide legal assistance. It urged the Centre, particularly Union ministers J P Nadda and Jitendra Singh, to ensure the immediate release of detainees, prevent any coercive or retaliatory action against protesters and withdraw all FIRs registered against them. The CJP also reminded the government of its commitment to provide a written guarantee by Tuesday, July 28, reiterating that its decision to suspend the nationwide protest was taken in good faith based on the Centre's assurances. Warning that any deviation from those assurances would amount to a breach of trust with both the organisation and "lakhs of young Indians", the CJP said the government's credibility depended on honouring its promises. It demanded that all detainees be released and FIRs withdrawn by Tuesday, failing which it would "take further necessary steps." The CJP ended its 36-day protest on Saturday after the Centre accepted several of its key demands, including examination reforms, and Education Minister Dharmendra Pradhan resigned. However, the organisation said the government's commitments must now be implemented in both letter and spirit.

## Iran: US Not Involved in Hormuz Talks With Oman



Iran's foreign ministry on Monday said the United States was not involved in recent talks with Oman over the administration of the strategic Strait of Hormuz. "These talks have no connection with the United States. They are a bilateral matter between Iran and Oman, and they are continuing," said the ministry's spokesman Esmaeil Baqaei in a weekly press briefing, adding that the waterway "remains closed".

## Indian-Origin Diamond Trader Freed in Mali After •4 mn Ransom



Surat: An Indian-origin diamond businessman allegedly kidnapped in Mali in April has been released after his family paid a whopping Euro 4 million (nearly Rs 44 crore) ransom, sources said. The abductors initially demanded around Rs 100 crore, but 75-year-old diamond merchant Dhiru Ramani's family members, who live in the US, negotiated the amount down before securing his release, they said. The family paid a ransom of Euro 4 million (about Rs 44 crore) to secure his release last week in the West African country, a Surat-based source familiar with the developments said on Sunday. Ramani, originally from Gujarat's Amreli district and associated with the diamond trade in Surat, remains in Mali where local authorities are questioning him after his release, the source told PTI on condition of anonymity. The businessman was allegedly abducted three months back while he was in Mali, where he recently acquired a gold mine and had been living for some time. "He has been released, but he is still in Mali. The local police are questioning him about his release and the circumstances surrounding it," the source said. Ramani's US-based family handled the negotiations on its own, and no Indian government agency was involved in the process, as per the source. He is originally from Dhar village in Amreli district and has been associated with the diamond business since around 1980. He later moved to the United States, where his family is engaged in the international diamond trade. Around the time of the alleged kidnapping in April, the Indian Embassy in Bamako, the capital of Mali, issued a general security advisory urging Indian nationals living there to exercise caution. "Due to recent security developments and reported attacks in Kati and other parts of Mali, the Embassy of India in Bamako urges all Indian nationals residing in Mali to remain highly vigilant, exercise utmost caution, stay indoors, and strictly follow the instructions issued by the Malian authorities from time to time," the advisory dated April 25 had said. The advisory, however, did not refer to any specific incident or individual.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి...

### అర్జున్ అవార్డు గ్రహీత చేతన్ ఆనంద్ పిలుపు




పెద్దాపురం, జూలై 27, జి ఎస్ బి వార్త : పెద్దాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో వివిధ రంగాలలో నైపుణ్యాలను సాధించిన విద్యార్థులను అభినందించు "అభినందన" కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్జున అవార్డు గ్రహీత, జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో నాలుగు సార్లు విజయం సాధించిన బి చేతన్ ఆనంద్ విచ్చేసి పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఒక్కటే ముఖ్యం కాదని వారు అన్ని రంగాలలోను నైపుణ్యాన్ని సాధించాలని, కనీసం ఏదో ఒక క్రీడను అలవాటుగా ఆడాలని, అప్పుడే అన్ని విషయాలలో చురుకుగా వుంటారని పేర్కొంటూ చదువుతో పాటు అన్ని రంగాలలో శిక్షణ ఇస్తున్న శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల వంటి పాఠశాలలు నేటి తరానికి చాలా అవసరం అన్నారు. శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ శ్రీ విజయ్ ప్రకాష్ మాట్లుడుతూ విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్నా దానికి ముఖ్య కారకులు తల్లిదండ్రులని, విద్యార్థులందరు తమ తల్లిదండ్రులు సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిక అయిన విద్యార్థులు ముఖ్య అతిథి, విజయ్ ప్రకాష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, ఒక యోగి ఆత్మకథ వంటి పుస్తకాలతో వివిధ కథల పుస్తకాలు, అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ యమ్వివియస్ మూర్తి, ప్రొఫెసర్ సంతానం, పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ ప్రశాంతి, మీడియా కోఆర్డినేటర్ ఉషా చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లెబాట--ఈగల్ కార్యక్రమంలో డ్రగ్స్, గంజాయిపై విద్యార్థులకు విస్తృత అవగాహన

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసు అధికారుల పిలుపు



అడ్డతీగల,(జిఎస్ బి వార్త)జూలై 27: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపడుతున్న చర్యల్లో భాగంగా,ఐజీపీ ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు పోలవరం జిల్లాలోని అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు అనూప్ జూనియర్ కళాశాలల్లో "పల్లెబాట--ఈగల్" కార్యక్రమం లో భాగంగా డ్రగ్స్, గంజాయి నివారణపై విస్తృత అవగాహన సదస్సును అడ్డతీగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.గజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ విభాగం అధికారులు విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే తీవ్ర పరిణామాలపై సమగ్రంగా వివరించారు. గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కుటుంబం, సమాజం,భవిష్యత్తు మరియు విద్యార్థుల కెరీర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు.అలాంటి అలవాట్లు నేరచరిత్రకు దారితీసే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. విద్యార్థులకు ఆపరేషన్ చైతన్యం,ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్,జాయింట్ ట్రైన్ ఆపరేషన్,ఆపరేషన్ వజ్ర ప్రహార్ వంటి ఈగల్ విభాగం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాల లక్ష్యాలు,వాటి ద్వారా మాదకద్రవ్యాల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అధికారులు స్పష్టం చేశారు.దేశానికి యువతే గొప్ప బలమని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని,దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనూప్ కళాశాల కరస్పాండెంట్ చీకట్ల ఆశీర్వాదం,ఈగల్ ఇన్‌స్పెక్టర్ పి.వి.సూర్యమోహన్ రావు,అడ్డతీగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.గజేంద్ర కుమార్,ఎస్ఐ బి.వినోద్,ఈగల్ టీమ్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ మధు, వీరబాబు,రాజు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ కళాశాల, అనూప్ కళాశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన నాయకునికి డిసిసిబి చైర్మన్ పరామర్శ



సామర్లకోట, జూలై 27, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణ జనసేన పార్టీ నాయకులు రాజాల శ్రీను ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో, వారి నివాసానికి వెళ్లి కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీను ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. శ్రీను పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అలాగే ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించి, మనోధైర్యాన్ని నింపారు. జనసేన పార్టీ కుటుంబం ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని, కార్యకర్తల సంక్షేమమే పార్టీకి అత్యంత ప్రాధాన్యమని ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. రాజల శ్రీను త్వరగా కోలుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

# జెసిఐ ఆదర్శ డైమండ్స్ కాకినాడ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్స్ కి స్టీల్ ప్లేట్స్ పంపిణి




కాకినాడ సిటీ, జూలై 27, (జిఎస్ బి వార్త) : జెసిఐ ( జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ) ఆదర్శ డైమండ్స్ కాకినాడ వారి ఆధ్వర్యంలో గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ మరియు పరదేశమ్మపేట మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనము చేయు నిమిత్తం మొత్తం 416 స్టీల్ ప్లేట్స్ ను వితరణ చేశారు గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రాజుకు 208 ప్లేట్స్ ను అందచేసినారు పాఠశాల విద్యార్థుల అవసరముల నిమిత్తం ప్లేట్స్ బహుకరించడం ఆనందదాయకమని సమాజ సేవ తో పాటు విద్యార్థుల అవసరాలు తీర్చడం లో జేసీఐ సంస్థ ముందు ఉంటాయని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రాజు అభినందించారు. ఈ కార్యక్రమలో జెసిఐ ప్రెసిడెంట్ కడలి లక్ష్మీ సౌజన్య, ట్రెజరర్ కర్రి రాజ భాస్కరరెడ్డి, ముఖ్యఅతిథి జోన్ అడ్వైజర్ జ్యోతిశ్రీధర్, లామ్ అడ్వైజర్ ప్రవల్లిక, వైస్ ప్రెసిడెంట్ కొవ్వూరి సాయి రెడ్డి,ప్రాజెక్ట్ డైరెక్టర్ గొలుగూరి దుర్గా ప్రసాద్ రెడ్డి, లంకె లెనిన్, ఎం. శిరీష మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఎలైట్ కాకినాడ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్స్ కి స్టీల్ ప్లేట్స్ పంపిణి




కాకినాడ సిటీ, జూలై 27, జి ఎస్ బి వార్త : రోటరీ క్లబ్ ఎలైట్ కాకినాడ మరియు జెసిఐ ఆదర్శ డైమండ్స్ కాకినాడ వారి ఆధ్వర్యంలో గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ మరియు పరదేశమ్మపేట మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనము చేయు నిమిత్తం మొత్తం 416 స్టీల్ ప్లేట్స్ ను వితరణ చేశారు గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రాజుకు 208 ప్లేట్స్ ను అందచేసినారు పాఠశాల విద్యార్థుల అవసరముల నిమిత్తం ప్లేట్స్ బహుకరించడం ఆనందదాయకమని సమాజ సేవ తో పాటు విద్యార్థుల అవసరాలు తీర్చడం లో జేసీఐ మరియు రోటరీ స్వచంద సంస్థలు ముందు ఉంటాయని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రాజు అభినందించారు ఈ కార్యక్రమలో ముఖ్య అతిథి రోటరీ క్లబ్ ఎలైట్ కాకినాడ ప్రెసిడెంట్ లంకె లెనిన్ మెంబర్స్ కడలి లక్ష్మీ సౌజన్య,కర్రి రాజ భాస్కరరెడ్డి, గొలుగూరి దుర్గా ప్రసాద రెడ్డి,ఎం శిరీష, కొవ్వూరి సాయి రెడ్డి, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పోటీపరీక్షల లీక్ లపై నేడువైయస్సార్సీపి భారీ ధర్నా

### యువజన విభాగం అధికార ప్రతినిధి ..ఉంగరాల సతీష్




నీట్ పరీక్ష, మెగా డీఎస్సీ పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీలు, విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి వంటి ప్రజా సమస్యలపై ఈ నెల 28న భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి వుంగరాల సంతోష్ వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం ఒక రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, రాష్ట్రంలోని విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న తీవ్రమైన అన్యాయాలకు వ్యతిరేకంగా చేపడుతున్న ప్రజా నిరసన అని స్పష్టం చేశారు. అప్పులు చేసి మరీ పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని, వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రధాన డిమాండ్‌లు: మెగా డీఎస్సీ నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పేపర్ లీకేజీలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ, మెగా డీఎస్సీ అవకతవకల వల్ల నష్టపోయిన విద్యార్థులు, నిరుద్యోగులకు తక్షణమే న్యాయం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ముఖ్యమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న నిరసన ర్యాలీకి రాష్ట్రంలోని ప్రజలు, యువత ఘన విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఏపీ తీర ప్రాంతాల్లో వరద నీటి నిర్వహణ, నగరాల అభివృద్ధిపై కేంద్రాన్ని వివరణ కోరిన ఎంపీ సానా సతీష్ బాబు




ఏపీలో డీప్ వాటర్ చమురు అన్వేషణ, తీరప్రాంత మౌలిక వసతులపై రాజ్యసభలో సానా సతీష్ బాబు ప్రశ్న

న్యూఢిల్లీ, జూలై 27: ఆంధ్రప్రదేశ్‌లో డీప్‌వాటర్, అల్ట్రా డీప్‌వాటర్ చమురు, సహజవాయు అన్వేషణ ప్రాజెక్టులు, వాటి ద్వారా ఉపాధి అవకాశాలు, అలాగే తీరప్రాంత నగరాల్లో వరదనీటి నిర్వహణ, కాకినాడలో చేపట్టిన పరిశోధనలు, మౌలిక వసతుల అభివృద్ధిపై రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయు మంత్రిత్వ శాఖ సమాధానమిస్తూ, ఆంధ్రప్రదేశ్ తీరంలోని కృష్ణా–గోదావరి బేసిన్‌లో తొమ్మిది డీప్‌వాటర్, అల్ట్రా డీప్‌వాటర్ అన్వేషణ, ఉత్పత్తి బ్లాక్‌లు ప్రస్తుతం కార్యకలాపాల్లో ఉన్నాయని వెల్లడించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు, స్థానిక నైపుణ్యాభివృద్ధి, తీర ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని తెలిపింది. అయితే, ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక డీప్‌వాటర్ ఎనర్జీ హబ్‌గా అభివృద్ధి చేసే ప్రత్యేక పథకానికి ఇప్పటివరకు ఆమోదం ఇవ్వలేదని స్పష్టం చేసింది. అయినప్పటికీ, ఎజుస్రా విధానం కింద కొనసాగుతున్న అన్వేషణ కార్యకలాపాల ద్వారా సముద్ర రవాణా, లాజిస్టిక్స్, ఫ్యాబ్రికేషన్, ఆఫ్‌షోర్ ఇంజినీరింగ్ రంగాలకు అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొంది. మరో ప్రశ్నకు సమాధానంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం,ాూవీ=ఖు 2.0 కింద ఆంధ్రప్రదేశ్‌లో తీరప్రాంత నగరాల్లో 14 స్టార్మ్‌వాటర్ డ్రైనేజ్ ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని వెల్లడించింది. అలాగే 194 నీటి వనరుల పునరుద్ధరణ ప్రాజెక్టులు కూడా చేపట్టినట్లు తెలిపింది. కాకినాడలో వరద నీటి నిర్వహణపై జాతీయ జలవిజ్ఞాన సంస్థ (National Institute of Hydrology - NIH) భాగస్వామ్యంతో అధ్యయనాలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (స్రూూ), విజయవాడతో కలిసి తీరప్రాంత నగరాల సమగ్ర డ్రైనేజ్, వరద నివారణ (జణఖీవీ) ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొంది. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కూడా అర్బన్ స్టార్మ్ వాటర్ ఫ్లడ్ మేనేజ్‌మెంట్ మోడల్ రూపొందించినట్లు కేంద్రం వెల్లడించింది.

# ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు ప్రధాన కొలమానం..

### -రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలి..

### పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### పి జి ఆర్ ఎస్ అర్జీలు 343 జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



కాకినాడ జూలై 27: (జిఎస్ బి వార్త) ప్రజలకు అందే ప్రభుత్వ సేవలకు ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు ప్రధాన కొలమానమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు... సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వివేకానంద హాలు నందు జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు నిర్వహించారు. ఈ పి జీ ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు అపూర్వ భరత్,డిఎల్డి ఓ.పి.వాసుదేవరావు,బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు నోడల్ అధికారి జే వేణుగోపాల్ జి జి హెచ్ పరిపాలన అధికారి ఎం శ్రీధర్ అర్జీదారుల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లా డుతూ పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలకు వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్ ప్రాముఖ్యతపై కలెక్టర్ అధికారులకు వివరించారు.సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చే అర్జీ దారు లతో అధికారులు వారి సమస్యలను ఓపిగ్గా విని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలు ఈ కాల్స్ సరైన స్పందన ఇవ్వడం ద్వారా ప్రభుత్వ సేవల నాణ్యత మెరుగు పడుతుందని, ప్రజలు నుండి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖలు అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, ధరఖాస్తు దారులతో మాట్లాడి నిర్ణీత గడువు లోగా సత్వర పరిష్కారం చూపాలన్నారు.అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. అర్జీదారులకు సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే,దానికి గల కారణాలను లబ్దిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూప కూడదని, ఎండార్స్మెంట్లు తప్పుగా నమోదు చేయ డం వంటి అంశాలు పట్ల సంబంధిత సిబ్బం దిపై శాఖా పరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చ రించారు. మానవీయ కోణంలో ప్రతి సమస్యకు నిబంధనలకు లోబడి పరిష్కారాలు అందించా లన్నారు.

రెవెన్యూ క్లినిక్ కు 33 అర్జీలు..

రెవిన్యూ క్లినిక్ 33 లో అర్జీలు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ క్లినిక్ లో డి ఆర్ ఓ డా. తిప్పే నాయక్ అర్జీలుస్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించ కుండా నిర్దేశిత గడువులోపల సమస్యను పరిష్కరించాలన్నారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యా దును క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు.ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి సమస్యకు నాణ్యతతో సంతృప్తి కరమైన పరిష్కార మార్గాలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న కిర్లంపూడిలో ముద్రగడ సంస్మరణ సభకు పెద్ద ఎత్తున తరలిరండి – కన్నబాబు పిలుపు

### సీఎం చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన వైస్సార్సీపీ నేతలు

కాకినాడ:(జిఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం ముద్రగడ సంస్మరణ సభపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. మాజీమంత్రి కు రసాల కన్నబాబు పిలుపులి

ఆగస్టు 1వ తేదీన కిర్లంపూడిలో జరగనున్న ముద్రగడ సంస్మరణ సభకు పార్టీలకు, కులాలకు అతీతంగా ఆయన అభిమానులుగా పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ మంత్రి కురుసాల కన్నబాబు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ పార్టీ క్యాడర్‌కు స్టేజిని పంచుకోవడానికి వీల్లేదంటూ మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ముద్రగడను ఒక వర్గ శత్రువుగా చూడటం ముఖ్యమంత్రిగా మీకు తగదు" అని అన్నారు. ముద్రగడ అంత్యక్రియలు అన్నీ ఆయన కోరిక మేరకే కుటుంబ సభ్యులు చేశారని, ఆయన మాట ప్రకారమే జరిగాయని కన్నబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆహ్వానాన్ని ఎవరూ కాదనలేరని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. ఆగస్టు 1వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ముద్రగడ సంస్మరణ సభకు అభిమానుల కోరిక మేరకు పార్టీలకు అతీతంగా తరలిరావాలని కోరారు.ముద్రగడ అంత్యక్రియలు అన్నీ ఆయన కోరిక మేరకే కుటుంబ సభ్యులు చేశారని, ఆయన మాట ప్రకారమే జరిగాయని కన్నబాబు స్పష్టం చేశారు.

